# మాయాలోకం


'నాన్నా! నాకు ఉద్యోగం దొరికేసింది!' సంబరంగా పరిగెత్తుకొచ్చాడు శేషు.

పోరా! నిన్ననే డిగ్రీ పాసైనట్టుగా రిజల్ట్స్ వచ్చాయి.

ఈరోజే ఉద్యోగమా! ఆశ్చర్యం, అనుమానం మేళవించిన గొంతుతో ప్రశ్నించారు శేషు నాన్నగారు.

నిజంగా నిజం నాన్నా! ఓ ప్రభుత్వాఫీసుకు వెళ్ళి డిగ్రీ పాసయ్యానన్నా ... వెంటనే ఉద్యోగంలో చేరు అన్నారంతే! నేను కూడా నమ్మలేకపోయా. కానీ – అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ అప్పటికప్పుడు టైప్ చేయించి చేతికి చేసరికి నమ్మకుండా వుండలేకపోయానంతే! కావలిస్తే చూడు ...

## కల'వరం'




ఇదిగో ..., నా అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ ...

అంతే ... నాన్నగారి నోట మాట కరవైంది!

* * *

అయ్యబాబోయ్ ... అన్ని కూరలే! ఓ నాల్రూపాయలకు ఏమొస్తే అవి ఓ నాలుక్కూరలు తీస్కురమ్మంటే బస్తాతో మోసుకొచ్చేశారేంటి? ఎంత తగలేశారేంటి? అవునూ తీసుకెళ్ళింది పది రూపాయలేగా ...? గయ్యాళి సుబ్బులు గయ్యిమంటూ మొగుడి మీద అరచింది.

అవునే ...! అన్ని రకాల కూరలూ పది రూపాయిలకు ఏమొస్తే అవి ఇమ్మన్నా, ఆ కూరలబ్బాయి ఎగిరి గంతేశాడనుకో ... వెంటనే ఓ కుర్చీ తీసుకొచ్చి అందులో బలవంతంగా కూర్చోబెట్టాడు. ఓ కూల్డ్రింక్ కూడా ఇచ్చాడు. గబగబా బస్తా కట్టి, రిక్షా కూడా అతనే పిలిచి రిక్షా ఖర్చులకోసం ఓ పావలా నా చేతిలో పెట్టాడు. ఎంత మంచివాడో ... అన్నాడు సుబ్బులు మొగుడు సుబ్బారావు తెగ సంబరంగా.

ఇదెలా సాధ్యమయ్యిందండీ ... ఆవిడ గొంతులో కొండంత సందేహం, రవ్వంత ఆశ్చర్యం ...

* * *

అమ్మా! నాకు ఇంజనీరింగ్‌లో సీటొచ్చిందే ... రయ్యిమంటూ ఇంట్లోకి దూసుకొచ్చింది అరుణ.

అత్యాశకు పోకు ... అంత డబ్బు మనమెక్కడ తేగలంగానీ బుద్ధిగా ఇంటిపనీ, వంటపనీ నేర్చుకో ... రేపు పెళ్ళాయ్యాక అత్తింట్లో కాస్త సుఖమన్నా దక్కుతుంది ... విసుగ్గా బదులిచ్చింది మధ్యతరగతి ఇల్లాలు శారదమ్మ.

ఏమ్మా ... నేను చదుకోవడం నీకిష్టంలేదా?

ఇష్టంలేకేం కానీ – ఈరోజుల్లో చదువుకోవడాలు లేవు తల్లీ ... చదువు'కొనడాలే'! అంత తాహతు మనకు లేదుగానీ – కాస్త ఇల్లు ఊడ్చు.

నా చదువుకోసం నువ్వు ఒక్క పైసా కూడా ఖర్చు చెయ్యక్కర్లేదు. ఇప్పుడంతా ఉచిత విద్యే! ఫీజుల్లేవు. పుస్తకాలన్నీ ఫ్రీ.

ఇదెక్కడి చోద్యమే ... శారదమ్మ నోరు నొక్కుకుంది. ఆ నోరలాగే వుండిపోయింది.

* * *

"ఈ నెల నుంచి ఇంటి అద్దె ఓ యాభై ..." ఇంటి యజమాని అద్దె వసూలు కోసం వస్తూ వస్తూ ఇంకా గుమ్మంలో ఉండగానే అనౌన్స్ చెయ్యడం ప్రారంభించాడు.

అంతే ... సగటు మానవుడి గుండెల్లో బండరాయి పడిపోయింది. ఇంటి ఓనరు పీనుగ రావడం, వస్తూనే అదేదో శుభవార్త అన్నట్టుగా అద్దె పెంచుతున్నట్టుగా చెబ్తున్నాడంటూ సణుక్కుంటున్నాడు. అయినా తప్పదుగా ... మొహమంతా నవ్వు పులుపుకుని ...

"రండి ... రండి, మీకోసమే చూస్తున్నా ... ఇదిగో అద్దె. ప్రస్తుతానికి మీరు నన్ను కాస్త కనికరించాలి. అసలే ఖర్చుల్లో వున్నా.

(మిగతా 78వ పేజీలో)



22-12-95 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

# సమీక్షణం

## మానవతా మందిరం

(గేయ కవితా సంపుటి)

[రచన: కొల్లు రంగారావు; పుటలు: 38; వెల: రూ. 10/-లు; ప్రతులకు: కొల్లు రంగారావు, ఉపన్యాసకుడు, 5-6-2/1/ఎ, ఎ.జి.ఓస్ కాలనీ, కామారెడ్డి-503 111]

'గేయ రంగాకరం' అని పిలవబడే ఈ గేయ కవితా సంపుటిలో మొత్తం 38 గేయాలున్నాయి. అనగా పేజీకొకటి చొప్పన గేయాలు వున్నాయి. ఇది రచయిత తృతీయ ముద్రణ.

ఇందులోని గేయాలు కొన్ని ఆకాశవాణి హైదరాబాద్ మరియు నిజామాబాద్ కేంద్రాల నుంచి ప్రసారం కాబడగా, కొన్ని గేయాలు పత్రికలలో కూడా ముద్రితమైనాయి.

ఈ గేయాలు చక్కని భావన కలిగి, పాఠకులకు తగిన హితబోధను కూడా చేస్తున్నాయి. ఉదాహరణకు 'చీమలా శ్రమించు' గేయంలో 'సోమరితనమున్నవారు తమకు తామే శత్రువులని' సున్నితంగా హెచ్చరిస్తున్నారు ఈ రచయిత.

ఈ చక్కని గేయ సంపుటి అటు పాడుకొనటానికి అనువుగానే కాక ఇటు నీతి బోధకరంగా కూడా వున్నది.

## మౌన జ్ఞాపకం

[రచన: కాంచనపల్లి రాజేందర్ రాజు; పుటలు: 52; వెల: సాధారణ వెల: రూ. 10/-లు; పోషక ప్రతి వెల: రూ. 22/-లు; ప్రాప్తిస్థానం: సాహితీ సమితి, 6-7-42/ఎ, హనుమకొండ-11. ]

'మౌన జ్ఞాపకాల' వసతి గృహానికి అధిపతి రాజేందర్‌రాజు. ఇక్కడకు నాలుగు దిక్కుల నుండి జీవితానుభవాలు, కథలు, గాథలుగా వచ్చి చేరతాయి.

ఈ జ్ఞాపకాలన్నింటిని రచయిత హనుమకొండ 'సాహితీ సమితి' బృందంతో పంచుకున్నట్టివే అనంతరం అవి వివిధ పత్రికలలో ముద్రితమైనవి కూడా.

ఇందులో ప్రస్తావించబడినట్టి అంశాలన్నీ అందరికీ అనుభవంలోనివే కాబట్టి, పాఠకులను అవి ఎంతో ఉత్సుకతతో చదివిస్తాయి.

'చౌరసా - జీవితాల్ని
ముఖ్యంగా జ్ఞాపకాల్ని
బ్రతికిస్తుంది' - అని అంటాడు కవి.

మానవ సంబంధాలపట్ల మక్కువ వున్నవాడు కనుకనే 'ఆత్మీయతల్నీ' అనురాగాల్నీ వదలి ఎలా వెళ్ళగలం, ఎక్కడికో - అని అంటాడు.

'స్నేహమంటే మమతానురాగాల ఖజావ' అని అందంగా చెవ్తున్నారు రచయిత.

మృదువైన కాగితంపై, ముచ్చటగొలిపే ముద్రణ ఈ పుస్తకానికి ప్రత్యేక ఆకర్షణలు.

## మనసే ఒక పూలతోట

[రచన: క్రాంతికార్; పుటలు: 122; వెల: రూ. 50/-లు; ప్రాప్తిస్థానం: విశాలాంధ్ర బుక్ స్టాల్.]

హిప్నో - సైకో థెరపిస్టుగా, మెజీషియన్‌గా, రచయితగా, సంపాదకునిగా, సామాజిక ఉద్యమాలతో సంబంధం వున్న వ్యక్తి పేరు పొందిన శ్రీ క్రాంతికార్ కలం నుండి వెలువడిన ఈ అద్భుత గ్రంథం పాఠకుల మనసులను ఇట్టే ఆకర్షించగలదు.

మనసు కూడా ఒక పూలతోట లాంటిదే. తోటలో ఏ మొక్కలు వేస్తామో, ఆ పూవు పూసినట్టు మన మనస్సులలో కూడా ఏ భావాలు నాటుతామో అవే మనల్ని శాసిస్తాయి. తోటలకు మల్లే మనసుకు కూడా చీడ పీడల చిక్కు గండాలు తప్పవు. మనసు నుంచి వినాశకరమైనట్టి ఆలోచనలను కలుపు తీసినట్టు ఏరివేస్తే, మన మనోవనం నందనవనం కాగలదు. అవ్వుడు జీవనపథం పూలబాటగా మారుతుంది. ఆ మనసే ఒక పూలబాట అవుతుంది.

ఇందులో మొత్తం 26 వ్యాసాలున్నాయి. ఇవన్నీ కూడా లోగడ 'అభిసారిక' మాసపత్రికలో వరుసగా వచ్చినట్టివే. అవ్వుడు అవి పాఠకులను విశేషంగా అలరించినట్టు తెలుస్తున్నది.

తమ వ్యాసాల్ని రచయిత పలు రంగాలలో మనం విజయం సాధించటానికి అనేక సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వాటిని గూర్చి స్థూలంగా పరిశీలిద్దాం.

"ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు మీ అభివృద్ధి కోసం మీరేమి చేస్తున్నారు? ఏమి చేయకుండానే మీరు అభివృద్ధి చెందకపోవటానికి ఎవరో కారణం అంటారేమిటి?" అని యువతీయువకులను నిలదీస్తున్నారు రచయిత తమ "ఈ సమాజంలో మీ స్థానం ఏమిటో తేల్చుకోండి" అన్న వ్యాసంలో.

"సిగ్గరితనం ఉన్నవారు ఎంతో మందిని, వీలైతే అంత మందిని కలవాలి. ఏ సందర్భాలలో సిగ్గనిపించి భయానికి, ఆందోళనకు గురవుతున్నారో ఆయా సందర్భాలను తరచు డీకొనాలి. అవ్వుడు క్రమంగా ఆ కాంప్లెక్స్ తగ్గుతూ పోతుంది" అని సలహా నిస్తున్నారు "సిగ్గుకు స్వస్తి చెప్పండి" అన్న వ్యాసంలో.

ప్రేమ, అభిమానం, ఆప్యాయత, అనురాగం వంటి అనుభూతులు మనిషి శరీరంలో ఆరోగ్యాన్ని పెంచుతాయని, అటువంటి వారి శరీరంలో రక్షణ యంత్రాంగం బాగాపనిచేసి బయట నుండి సోకే జబ్బుల నుండి శరీరాన్ని కాపాడుతాయన్న శాస్త్రజ్ఞుల అభిప్రాయాన్ని వుటంకిస్తూ రచయిత, 'ఆరోగ్యం కోసం ప్రేమించండి' అని పాఠకులకు సలహా నిస్తున్నారు.

మీ ఆలోచన విధానాన్ని, దృక్పథాన్ని మార్చి, మీ వ్యక్తిత్వాన్ని వికసింపచేసే చక్కని గ్రంథమిది.

- జొన్నలగడ్డ వెంకటరత్నం

---

ఓ రెండు నెల్లు గడువిస్తే చాలు. ఆ తర్వాత నుంచి మీ ఇష్టం.." వేడుకున్నాడు.

"అబ్బే ... అదేం కుదరదండీ ... అందరికీ ఒకటి, మీకొకటి ఎలా సాధ్యమవుతుందీ? ఏమైనాసరే ... ఈ నెల నుంచి ఇంటి అద్దె ఓ యాభై తగ్గిస్తున్నా అంతే!" విస్పష్టంగా చెప్పి చకచకా వెళ్ళిపోయాడా ఓనరు.

పగటు మానవుడు సింపుల్‌గా స్పృహతప్పి పడి పోయాడు.

* * *

ఇది కలా నిజమా! కలియుగాంతం, సత్య యుగ ప్రారంభం అంటే ఇదే కాబోలు... అనుకుంటున్నాడు ఆదిత్య.

"మా పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే ఈసారి నిజంగానే ధరలు తగ్గించేస్తాం. అందరికీ ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రజలందరికీ ఉచితంగా విద్యా బోధన ... అందరికీ గృహవసతి కల్పిస్తాం..." అంటూ ప్రచారాల హోరు వాగ్దానాల వర్షం దేశ ప్రజలపై ఎడతెరిపిలేకుండా కురుస్తోంది. అవును మరి ... ఎన్నికల సీజన్ వచ్చేసింది కదా!

ఎన్నికల పుణ్యమా అని ఎంత మార్పు! ఎంత మార్పు! అంటు సంబరపడిపోతున్నాడు పగటు మనిషిలా ఆదిత్య.

* * *

కెవ్వుమంటూ అరుస్తూ ఆందోళనగా లేచి కూర్చున్నాడు ఆదిత్య. అతను పూర్తిగా తడిసిపోయాడు. కళ్ళు నులుముకుంటూ చూస్తే ఎదురుగా ఖాళీ చెంబుతో అమ్మ ప్రత్యక్షం.

ఏరా ... కొంచెమన్నా సిగ్గుందా ... పన్నెండవ్వొస్తోంది. నిద్రలేవాలని కూడా అన్పించదా? ఎన్నిసార్లు పిలిచినా పలకవాయె. పైగా ఉద్యోగాలు దొరికేశాయి, ధరలు తగ్గిపోయాయి, సీట్లు దొరికాయి అంటూ ఒకటే గొణుగుడు ... ఏమిటీ గోలంతా? పగటి కలలు కంటున్నావా? లే ... లే ...

-మల్లాది కామేశ్వరరావు